RNI NO Tel / 2012/4241

# హైద్రాబాద్ ఎస్టేట్

THE LARGEST CIRCULATED TELUGU NEWS PA

hyderabadestate.co.in

సంపుటి : 13 | సంచిక : 302 | గురువారం 30 -4-2026 | ఎడిటర్ : బిట్టు లక్ష్మినారాయణ | పేజీలు : 06 | వెల : 5-00


Hyderabad, Vijayawada,vishakaptnam,Tirupathi,Ananthapuram,Guntur,Ongole, Kadapa,Medak Sangareddy,Siddipet, Nalgonda,Karimnagar



## దేశంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్‌దే విజయం

● దేశంలో బిజెపి కులమతాల పిచ్చి రేపుతోంది
● ప్రధాని పదవిని కూడా రాహుల్ గాంధీ త్యాగం చేశారని..
● పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్

2 లో



## చంద్రబాబుకు బిజినెస్ రిఫార్మర్ అవార్డు

● టీమ్ స్పిరిట్ వల్లనే రాష్టానికి పెట్టుబడులు
● మంత్రులు, అధికారులకు నేడు బాబు విందు

# తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణానికి కార్యాచరణ



● 150 మీటర్ల ఎత్తున నిర్మిస్తే మహారాష్ట్రకు సమస్యరాదు
● ముంపు వాటిల్లితే పరిహారానికి ప్రభుత్వం సిద్ధం
● అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్
● కిషన్‌రెడ్డితో మాట్లాడి మహారాష్ట్రను ఒప్పించాలి
● ఉత్తమ్‌ను ఆదేశించిన సిఎం రేవంత్

హైదరాబాద్,హైదరాబాద్ ఎస్టేట్ : తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణ కార్యాచరణ వేగవంతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. 150 మీటర్ల ఎత్తున నిర్మిస్తే మహారాష్ట్రలో పెద్దగా ముంపు ప్రభావం ఉండదని సిఎం అన్నారు. ఒకవేళ ముంపు వాటిల్లితే పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ బ్యారేజ్‌పై అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టుపై రూ.11 వేల కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. తుమ్మిడిహట్టి బ్యారేజ్ విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలంటూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సీఎం సూచించారు. ఇక్కడి నుంచి నీళ్లు తరలించడం సులవుగా ఉంటుందని అన్నారు. నీటి లభ్యత కూడా ఎక్కువేనని అన్నారు. అయితే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణానికి



కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రాజెక్టు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు. తుమ్మడిహట్టి నుంచి ఎల్లంపల్లికి నీటిని తరలించి లక్షలాది ఎకరాలకు

మిగతా 2లో



## సిఎం రేవంత్‌తో కొత్త డిజిపి ఆనంద్ భేటీ

● తనపై నమ్మకంతో డిజిపిగా నియమించినందుకు కృతజ్ఞతలు
● నేడు పదవీవిరమణ చేయనున్న ప్రస్తుత డిజిపి
● 1న బాధ్యతలు తీసుకోనున్న ఆనంద్

హైదరాబాద్,హైదరాబాద్ ఎస్టేట్ : తెలంగాణ నూతన డీజీపీగా నియమితులైన సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో భేటీ అయ్యారు. రాష్ట్ర శాంతిభద్రతల పరిరక్షణలో తనపై నమ్మకం ఉంచి డీజీపీగా బాధ్యతలు అప్పగించినందుకు సీఎంకు ఈ సందర్భంగా సీవీ ఆనంద్ కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో నేరాల

- మిగతా 2లో

## జైళ్లశాఖ పాత్ర సమాజంలో కీలకం

**ఖైదీలను సరిదిద్దే ప్రధాన బాధ్యత**
**ఢిల్లీ జైలు సిబ్బందికి శిక్షణ కార్యక్రమంలో డిజిపి**




మిగతా 2లో



# తండ్రికి విలువ ఇవ్వని కవిత అమ్మ ఎలా అవుతుంది

● అన్నమీద కోపంతో తండ్రిని తిడితే ఎలా
● ఎంతయినా కెసిఆర్ ఉద్యమకారుడు కదా
● కెసిఆర్ లేకుంటే కవిత ఎక్కడ ఉండేవారు
● లిక్కర్ కేసులో కవితకు ఇంకా క్లీన్ చిట్ రాలేదు
● తనకు పదవి ఇస్తే మరింత బాగా పనిచేస్తా
● మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

యాదాద్రిభువనగిరి, **హైదరాబాద్ ఎస్టేట్** తండ్రికి విలువ ఇవ్వని మనిషి అమ్మ ఎలా అవుతుందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కవితను ఉద్దేశించి ప్రశ్నించారు. తన అన్న మీద ఉన్న కోపాన్ని తండ్రి మీద చూపడం తప్పన్నారు. ఈ మేరకు టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవితపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కవిత పార్టీ పెట్టడం.. అది కూడా టీఆర్ఎస్ పేరు మీదనే పార్టీ పెట్టడం హాస్యాస్పదమన్నారు. కూతురికి తండ్రి అంటే ప్రేమ ఉండాలని.. కానీ కవిత తన మొదటి సమావేశంలో తండ్రిని తిట్టి మర్యాద పోగొట్టుకున్నారని అన్నారు. ఉద్యమకారుడు కేసీఆర్‌ను తిట్టడం తనకు బాధేసిందని తెలిపారు. మద్యం కుంభకోణంలో కవితకు ఇంకా క్లీన్ చిట్ రాలేదని.. కేసు పూర్తి కాలేదని



## అధికారం రావడం..పోవడం రొటీన్ వ్యవహారం

● హామీలు గుప్పించి..ప్రజలను మోసం చేస్తున్న రేవంత్
● కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగం అవుతామని కెసిఆర్ ఆనాడే హెచ్చరించారు
● రేవంత్‌తో నాకేమీ వ్యక్తిగత పంచాయితీ లేదు
● బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

## రాష్ట్రంలో పర్యాటక రంగానికి కొత్త కళ

● హైదరాబాద్‌లో భారీ స్థాయిలో కార్నివాల్ నిర్వహణ
● పర్యాటక కేంద్రాల్లో వారాంతపు సాంస్కృతిక ప్రదర్శనలు
● పర్యాటకశాఖ అధికారులతో సమీక్షలో మంత్రి జూపల్లి



హైదరాబాద్,హైదరాబాద్ ఎస్టేట్ రాష్ట్రంలో పర్యాటక రంగానికి కొత్త కళ తీసుకురావాలని ఉన్నతాధికారులను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు అధ్యక్షతన పర్యాటక మండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో పర్యాటక రంగానికి కొత్త శోభను తీసుకొచ్చేందుకు పలు అంశాలపై మంత్రి

మిగతా 2లో


## తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

● మొత్తం 95.1 శాతం ఉత్తీర్ణత 96.26 శాతం
● ఉత్తీర్ణతతో ముందున్న బాలికలు
● ఫలితాల్లో ములుగు జిల్లా ఫస్ట్..హైదరాబాద్ లాస్ట్



2లో

# తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణానికి కార్యాచరణ





(మొదటి పేజీ (తరువాయి)

సాగునీరు అందించేందుకు భగీరథ ద్వారా ప్రయత్నం జరుగుతోందని చెప్పారు. తుమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఆర్వీ అసోసియేట్స్, ఐఐటీ హైదరాబాద్ సమిష్టిగా నాలుగు ప్రతిపాదనలు ప్రభుత్వం ముందుకు తెచ్చారని వివరించారు. ప్రతీ ప్రతిపాదనకు అయ్యే ఖర్చు, అనుకూల, ప్రతీ కూలతలపై క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జరిగిన సమీక్షా సమావేశంలో దీనిపై సమగ్రంగా చర్చించినట్లు వెల్లడించారు. అధికారులు సూచించిన ప్రతిపాదనలను సిఎం పరిశీలించారని అన్నారు. మెడిగడ్డ, సుందిళ్ల, అన్నారం పునరుద్ధరణకు అవసరమైన పరీక్షలను వర్షాకాలం లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

ప్రతీ 1.5 మీటర్ల దూరంలో ఎస్పీటీ టెస్టులు నిర్వహించాలి. ప్రతీ మూడు మీటర్ల దూరంలో పెర్మిబిలిటీ టెస్టులు జరపాలి. బోర్లు వేస్తున్న సమయంలో రాయి వచ్చినప్పటికీ రాయి లోపటికి 5 మీటర్లు లోతుగా బోర్లు వెయ్యాలి. బ్యారేజ్ ల పునరుద్ధరణ కోసం నియమించిన సమన్వయ కమిటీ బ్యారేజ్‌లను సందర్శించి టైంలైన్‌ను ఫిక్స్ చేసుకోవాలి. డైరెక్టర్ క్షేత్ర స్థాయిలో ఉంటూ పునరుద్ధరణకు అవసరమైన పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలి.

పునరుద్ధరణ కోసం జరుగుతున్న పురోగతి పనుల వివరాలను ఎప్పటికప్పుడు సమగ్రంగా సమాచారం అందించాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఇరిగేషన్ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమావేశం లో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కు మార్‌రెడ్డితోపాటు ఆ శాఖ అధికారులతో భేటీ అయ్యారు.

# ప్రజారోగ్య సంరక్షణ కోసం వినూత్న పథకం

అమరావతి, భీమోదయం: రోగాల ముందస్తు నివారణ చర్యలకు ప్రాధాన్యతనిస్తూ వ్యక్తుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అంచనా వేసేందుకు సమగ్ర వైద్య పరీక్షలు చేపడతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ అమలు దిశగా వైద్యారోగ్య శాఖ ప్రధాన నిర్ణయాన్ని తీసుకుంది. 104 సంచార వైద్య వాహనాల ద్వారా సాలీనా రూ.162.72 కోట్ల వ్యయంతో గుర్తించిన ప్రతి వ్యక్తికీ 47 రకాల వైద్య పరీక్షలు చేపట్టే పథకానికి వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ బుధవారం ఆమోదం తెలిపారు. ఎన్‌సిడి సర్వేలో వివిధ జబ్బులపాలైన లేదా అవకాశమున్న వారిగా గుర్తించిన వారితో పాటు సంక్షేమ విద్యా వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులతో కలిపి ఏడాదికి 56,40,000 మందికి ఒక్కొక్కరికీ 47 రకాల పరీక్షలు చేస్తారు.

జబ్బులకు గురైన వారికి చికిత్స అందిస్తున్న ప్రస్తుత విధానానికి భిన్నంగా పౌరుల ప్రస్తుత సమగ్ర ఆరోగ్య పరిస్థితిని వివిధ పరీక్షల ద్వారా మదింపు చేసి తద్వారా రోగాలను నివారించే దిశగా తగు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలు సందర్భాల్లో వైద్యారోగ్య శాఖను ఆదేశించారు. ఈమేరకు విస్తృత చర్చలనంతరం 104 వాహనాల ద్వారా అమలుకానున్న పౌరుల ఆరోగ్య తనిఖీ(సిటిజన్ హెల్త్ స్క్రీనింగ్) పథకానికి మంత్రి ఆమోదం తెలిపారు.

# దేశంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్‌దే విజయం

నిజామాబాద్,ఏప్రిల్ 29 కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేతుల మీదుగా నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తామని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. బుధవారం ఉదయం నిజామాబాద్‌లో నూతన కాంగ్రెస్ కార్యాలయ భవనానికి మహేశ్ గౌడ్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్క భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రధాని పదవిని కూడా రాహుల్ గాంధీ త్యాగం చేశారని.. దేశం మొత్తం ఆయనవైపు చూస్తోందన్నారు. దేశంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ.. కుల, మతాల చిచ్చు రేపుతోందని మహేశ్ విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వంద సీట్లు రావటం ఖాయమన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని తెలిపారు. కేసీఆర్ పాలన తెలంగాణను 50 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లిందని మహేశ్ విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మరో పార్టీ పోటీ లేదన్నారు. మంచి నమూనాతో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా వెనక్కి తగ్గేది లేదని మహేశ్ కుమార్ స్పష్టం చేశారు. రెండున్నరేళ్లలో కాంగ్రెస్ పార్టీ ఎంతో అభివృద్ధి చేసిందని.. ఏడాది కాలంలో 4 లక్షల ఇండ్లు కట్టించి ఇచ్చామని మంత్రి సీతక్క వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే భూపతి రెడ్డి పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌తో కొత్త డిజిపి ఆనంద్ భేటీ

నియంత్రణ, డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యం,పోలీస్ వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేసే అంశాలపై సీఎం ఈ సందర్భంగా పలు సూచనలు చేసినట్లు సమాచారం. గతంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా సమర్థవంతంగా పనిచేసిన అనుభవం ఉన్న సీవీ ఆనంద్, ఇప్పుడు రాష్ట్ర పోలీస్ బాస్ గా పగ్గాలు చేపట్టడంతో పోలీస్ శాఖలో సరికొత్త ఉత్సాహం కనిపిస్తోంది.సీఎం రేవంత్ రెడ్డి సీవీ ఆనంద్‌కు శుభాకాంక్షలు తెలుపారు. రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా విధులు నిర్వహించాలని సూచించారు. సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ (1991 బ్యాచ్)ను డీజీపీగా నియమిస్తూ సీఎస్ కే.రామకృష్ణారావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుత డీజీపీ బి.శివధర్‌రెడ్డి ఏప్రిల్30న పదవీవిరమణ పొందనున్నారు. ఈ క్రమంలోనే మే 1న సీవీ ఆనంద్ నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించనున్నారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ కేడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారుల్లో సీవీ ఆనంద్ అత్యంత సీనియర్ ఐపీఎస్ అధికారి. ఇటీవలే యూపీఎస్సీ డీజీపీ పోస్టుకు అర్హులైన ఐపీఎస్‌ల జాబితాను రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం పంపిన విషయం తెలిసిందే. అందులో సీవీ ఆనంద్‌తోపాటు 1994 బ్యాచ్‌కు చెందిన వినాయక్ ప్రభాకర్ ఆప్టే, సౌమ్యామిశ్రా పేర్లు ఉన్నాయి.

# అధికారం రావడం.. పోవడం రొటీన్ వ్యవహారం

హైదరాబాద్,ఏప్రిల్ 29 అధికారం రావడం పోవడం రొటీన్‌గా జరిగే తంతు అని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ ,మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. నాయకులు, ప్రభుత్వాలు మారుతుంటాయి. ప్రజల స్థితిగతులు మారుతున్నాయా లేదా అని ఆలోచించడం లేదని తెలిపారు. బుధవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన జాయినింగ్ కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు. అధికారం తమకు కొత్తేం కాదని వెల్లడించారు. మొన్ననే తమ పార్టీ ఏర్పడి 25 ఏళ్లు పూర్తిచేసుకుందని గుర్తు చేశారు. తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీతోపాటు బీఆర్‌ఎస్ మాత్రమే నిలబడ్డాయని చెప్పారు. అధికారంలోకి రాకుంటే కొంపలు అంటుకుపోతాయి అనుకోవద్దని నేతలకు సూచించారు. గత ఎన్నికల సమయంలో కేసీఆర్ చిలుకకు చెప్పినట్టు చెప్పారని.. తొందరపడకండి ఆగమై ఓటు వేయకండి అని కేసీఆర్ కల్వకుర్తిలో చెప్పిన మాటలను గుర్తు చేశారు. కేసీఆర్ రైతుబంధు ఇచ్చే సమయంలో ఆయన ఇంట్లో నుంచి ఇస్తున్నారా? అని ప్రశ్నించారు.. పెద్ద రైతులకు ఎందుకు ఇస్తున్నారు అంటూ అడిగారన్నారు. ఎన్ని విమర్శలు వచ్చినా రైతుబంధు మాత్రం కేసీఆర్ ఆపకుండా ఇచ్చేవారని తెలిపారు. ఇప్పుడు పరిస్థితి ఎలా ఉందో చూడాలని ప్రజలకు సూచించారు. చాలా నియోజక వర్గాల్లో కేసీఆర్ గెలిస్తే చాలు ఈ ఎమ్మెల్యే మాకొద్దు అనుకుని తమ ఎమ్మెల్యేలను ఓడగొట్టారని కేటీఆర్ అన్నారు. అలా బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను ఓడగొట్టడం వల్లే కేసీఆర్ సీఎం కాలేకపోయారని తెలిపారు. తర్వాత మనకు చాలా షాక్‌లు తగిలాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. ఆ తర్వాత కేసీఆర్‌కి రెండోసారి ఫ్రాక్చర్ జరిగింది. మన పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ మారి వెళ్లిపోయారు. ఇక రేవంత్ రెడ్డి మీద నాకు గెట్టు పంచాయతీ లేదు. ఇంకా వేరే గొడవ ఏమీ లేదు. కానీ ఇష్టం వచ్చినట్లు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన వాళ్లు జనాలను మోసం చేశారు. అన్న వస్త్రానికి పోతే ఉన్న వస్త్రం పోతుందని కేసీఆర్ చెప్పారు. కానీ మనం వినలేదు. ఎన్నికల ముందు కల్వకుర్తిలో సర్వే చేయించాం. మన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఓడిపోతాడని క్లియర్‌గా చెప్పారు.

# తండ్రికి విలువ ఇవ్వని కవిత అమ్మ ఎలా అవుతుంది

ఎమ్మెల్యే తెలిపారు. డబ్బులు ఉన్నాయని పార్టీ పెట్టడమంటే పాన్ షాప్ పెట్టేంత సులువైందన్నారు. మంత్రి పదవిపై అధిష్ఠానం తనకు హామీ ఇచ్చిందని... మాట నిలబెట్టుకుంటుందనే నమ్మకం ఉందన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత కేబినెట్ విస్తరణ ఉండొచ్చని తెలిపారు. మంత్రి పదవి ఇస్తే మరింత కష్టపడి పనిచేస్తానని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. కవిత ఇటీవల చేసిన వ్యాఖ్యలు, రాజకీయ చర్యలపై స్పందిస్తూ ఆయన పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కవిత పార్టీ ఏర్పాటు విషయాన్ని రాజగోపాల్ రెడ్డి 'బిగ్ జోక్'గా అభివర్ణించారు. అదే విధంగా టిఆర్‌ఎస్ పేరుతో పార్టీ పెట్టడం మరో జోక్ అని వ్యాఖ్యానించారు. కవితకు ఉన్న గుర్తింపు కేవలం ఒక ఉద్యమకారుడు బిడ్డగా మాత్రమేనని, ఆమె స్వతంత్ర రాజకీయ నాయకత్వం ఇంకా నిరూపించుకోలేదని అన్నారు. మొదటి సమావేశంలోనే తన తండ్రి అయిన కేసీఆర్‌ను విమర్శించడం సరైంది కాదని రాజగోపాల్ రెడ్డి అభిప్రాయ పడ్డారు. తండ్రిపై గౌరవం, ప్రేమ ఉండాలని, అలాంటి విలువలు లేకపోతే ఆమె వ్యక్తిత్వం ప్రశ్నార్థకమవుతుందని ఆయన వ్యాఖ్యానించారు. తండ్రికి విలువ ఇవ్వని మనిషి అమ్మ ఎలా అవుతుందిఅంటూ ఆయన తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. అలాగే కవిత అన్నపై ఉన్న కోపాన్ని తండ్రిపై చూపడం సరికాదని అన్నారు. కుటుంబ సమస్యలను రాజకీయ వేదికపైకి తీసుకురావడం సరైన పద్ధతి కాదని ఆయన సూచించారు. కవితపై ఉన్న మద్యం కుంభకోణం ఆరోపణల విషయమై.. ఆమెకు ఇంకా క్లీన్ చిట్ రాలేదని, నిర్దోషి అని తేలలేదని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. కేవలం డబ్బులు ఉన్నాయనే కారణంతో పార్టీ పెట్టడం అంత సులువు కాదని, అది పాన్ షాప్ పెట్టినంత ఈజీ కాదని వ్యాఖ్యానించారు. తనంతట తాను పోటీ చేసినా కవితకు డిపాజిట్ కూడా రాదని రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. ఇక తన రాజకీయ భవిష్యత్తుపై మాట్లాడుతూ, అధిష్టానం తనకు పెద్ద పదవి ఇస్తే ఆ బాధ్యతను న్యాయంగా నిర్వహిస్తానని తెలిపారు. బుధవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యాలయంలో కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

# జైళ్లశాఖ పాత్ర సమాజంలో కీలకం



హైదరాబాద్,ఏప్రిల్ 2 జైళ్ల శాఖ పాత్ర సమాజానికి అత్యంత ముఖ్యమని, ఇది సులభమైన పని కాదని డిజిపి శివధర్ రెడ్డి పేర్కొన్నారు. జైలు సేవ అనేది కేవలం నాలుగు గోడల మధ్య తాళాలు వేసే పని కాదని, అది ఖైదీలను సరిదిద్దుతూ సమాజంలో తిరిగి కలిపే బాధ్యత అని చెప్పారు. శిక్షణార్థులు క్రమశిక్షణ, నిష్పక్షపాతిత్వం మరియు వృత్తిపరమైన నైపుణ్యాలను పాటిస్తూ ఖైదీలను గౌరవంతో చూడాలని సూచించారు. వారికి తన శుభాకాంక్షలు తెలియజేశారు. ఢిల్లీ జైళ్ల సిబ్బందికి ప్రవేశ శిక్షణ కార్యక్రమాన్ని సికాలో తెలంగాణ డీజీపి శివధర్ రెడ్డి ప్రారంభించారు. ప్రాథమిక ప్రవేశ శిక్షణ కార్యక్రమాన్ని ఈరోజు చంచల్‌గూడలోని స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కరెక్షనల్ అడ్మినిస్ట్రేషన్ (సికా)లో ప్రారంభించారు. శిక్షణ కార్యక్రమం రాష్ట్రాల మధ్య సమన్వయం మరియు సంస్కరణ పరిపాలనలో పరస్పర సహకారానికి ప్రతీకగా నిలుస్తోంది. 2026 సంవత్సరంలో మొత్తం 381 మంది ఢిల్లీ జైళ్ల సిబ్బంది దశలవారీగా శిక్షణకు ఎంపికయ్యారు. నేడు ప్రారంభమైన మొదటి దశలో 62 మంది శిక్షణార్థులు పాల్గొంటున్నారు. వీరిలో 61 మంది ఢిల్లీ జైళ్ల శాఖకు చెందినవారు, 1 తెలంగాణ జైళ్ల శాఖ వార్డర్ ఉన్నారు. ఇది అంతర్రాష్ట్ర సహకారాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. తొమ్మిది నెలల సమగ్ర శిక్షణ కార్యక్రమం శిక్షణార్థుల్లో వృత్తిపరమైన నైపుణ్యం, క్రమశిక్షణ మరియు మానవతా దృక్పథాన్ని పెంపొందించేలా రూపొందించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా అంతర్గత శిక్షణ, జైలు నియమాలు, క్రిమినాలజీ, విక్టిమాలజీ / పెనాలజీ, సైకాలజీ, సోషియాలజీ / సోషల్ వర్క్, క్రిమినల్ చట్టాలు, బాహ్య శిక్షణ శారీరక వ్యాయామం, బిపిఆర్ / డి ప్రమాణాల ప్రకారం పరేడ్, యోగా / ధ్యానం తదితర అంశాలపై శిక్షణ ఇస్తారు. శిక్షణార్థులు సికా ఆధునిక సదుపాయాలను వినియోగించుకోనున్నారు.

# రాష్ట్రంలో పర్యాటక రంగానికి కొత్త కళ



జూపల్లి కృష్ణారావు చర్చించారు. హైదరాబాద్‌లో భారీ స్థాయిలో కార్నివాల్ నిర్వహణకు ప్రతిపాద నలు సిద్ధం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ ఏడాది చివరిలో నవంబర్ లేదా డిసెంబర్‌లో వీటిని నిర్వహించేందుకు ప్లాన్ చేయాలని సూచించారు. రాష్ట్రంలోని కీలక పర్యాటక కేంద్రాల్లో వారాంతంలో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించాలని తెలిపారు. సోమశిల, రామప్ప, యాదాద్రి ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. గోల్కొండ, తారామతి బరాదరిలలో జరుగుతున్న పనులపై ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్షించారు. పర్యాటక ప్రాంతాల్లో కనీస సౌకర్యాల ఏర్పాట్లపై రాజీ లేకుండా పనులు చేపట్టాలని ఆదేశించారు. మరుగుదొడ్లు, టెంట్లు, గ్లాస్ హౌస్‌లు ఏర్పాటు చేయాలని అధికారులకు మంత్రి జూపల్లి స్పష్టం చేశారు. రహదారి పక్కన విశ్రాంతి కేంద్రాలు అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. ప్రతి టూరిజం ప్రాజెక్ట్‌కు నోడల్ అధికారులను నియమించాలన్నారు. జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ సమన్వయంతో నగరాన్ని సుందరీకరిస్తామని తెలిపారు. స్కైవాక్‌లు, శిల్పాలతో హైదరాబాద్‌కు కొత్త ఆకర్షణ తీసుకు వచ్చేందుకు కృషి చేస్తామని చెప్పారు.÷లంగాణను వెడ్డింగ్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దుతామని మంత్రి జూపల్లి పేర్కొన్నారు. మెడికల్, వెల్నెస్, గోల్ఫ్, ఫిలిం టూరిజంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. మధ్య ప్రాచ్య దేశాల్లో తెలంగాణ టూరిజంపై ప్రచారం నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. చైనా, వియత్నాం టూరిజం మోడళ్ల గురించి అధ్యయన యాత్రలపై ప్రతిపాదనలు వచ్చాయని తెలిపారు. వరంగల్, సోమశిలలో త్రీ స్టార్, ఫైవ్ స్టార్ హోటళ్ల ప్రతిపాదనలు వచ్చాయని మంత్రి జూపల్లి చెప్పారు. రామప్ప దేవాలయం వరకు ప్రత్యేక బస్సు సర్వీసులు నడపాలని అధికారులను ఆదేశించారు. పర్యాటక ప్రాజెక్టులకు నిర్దిష్ట కాలపరిమితితో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు.

# తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల




హైదరాబాద్,ఏప్రిల్29 తెలంగాణ పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. బుధవారం మధ్యాహ్నం ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు ఫలితాలను విడుదల చేశారు. మొత్తం 95.1 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది 5 లక్షల 28 వేలకు పైగా విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాశారు. టెన్త్ ఫలితాల్లో బాలికలదే పైచేయిగా నిలిచింది. బాలికలు 96.26 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 94.07 శాతం ఉత్తీర్ణత పొందారు. 5,731 స్కూళ్లలో వంద శాతం ఉత్తీర్ణత నమోదవగా.. 6 పాఠశాలల్లో సున్నా శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు విద్యాశాఖ వెల్లడించింది. పదో తరగతి ఫలితాలను 8096958096 అనే మీ సేవా వాట్సాప్ ద్వారా తెలుసుకోవచ్చు. మీ సేవా వాట్సాప్ నెంబర్‌కు విద్యార్థులు హాయ్ అని మెసేజ్ టైప్ చేయాలి. తర్వాత ఎస్‌ఎస్సి రిజల్ట్స్ అని టైప్ చేసి హాల్ టికెట్ నెంబర్‌ను ఎంటర్ చేస్తే ఫలితాలను చూడొచ్చు. ఇకపోతే సాంఘిక సంక్షేమ గురుకులాల్లో 99.10 శాతం ఉత్తీర్ణత సాధించారు. తెలుగు మీడియం విద్యార్థుల్లో 89.14 శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల్లో 95.86 శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. ఉర్దూ మీడియం విద్యార్థుల్లో 86.71 శాతం నమోదయ్యింది. ములుగు జిల్లాలో అత్యధికంగా 99.30 శాతం ఉత్తీర్ణత సాధించారు. హైదరాబాద్ జిల్లాలో అత్యల్పంగా 89.23 శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. గ్రేడ్స్ మాత్రమే కాకుండా సబ్జెక్టుల వారీగా మార్కులను వెల్లడించారు.

# యువతకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించిన సర్పంచ్ నవీన్

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి దానప్ప గారి చంద్రశేఖర్‌రంగారెడ్డి జిల్లా మహేశ్వరం గ్రామ పంచాయతీ కార్యాలయములో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రతీష్టాత్మకముగా చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగముగా సర్పంచ్ మునగపాటి నవీన్, అద్యక్షతన పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో బాలల సంరక్షణ, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు కార్యక్రమము నిర్వహించరు,ఇట్టి విషయమై గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో పిల్లలు తెలియక చేస్తున్న చిన్న చిన్న పొరపాట్లు వారి భవిష్యత్తుపై పెద్ద ప్రభావం చూపుతున్నాయి. పిల్లలు ఇంటర్నెట్ అలవాట్లపై తల్లిదండ్రులు నిరంతరం నిఘా ఉంచాలని, సైబర్ క్రైమ్ బారిన పడకుండా కాపాడుకోవాలని తమ పిల్లలకు తగిన సూచనలు ఇవ్వాలని తెలిపారు, మహేశ్వరం గ్రామానికి చెందిన వికలాంగునికి ట్రై సైకిల్ పంపిణీ చేయడము జరిగింది .హేశ్వరం ఎస్సై రాఘవేంద్రర్ , మాట్లాడుతూ పిల్లలు మొబైల్ ఫోన్లు వాడేటప్పుడు అపరిచితులతో మాట్లాడకూడదని, వ్యక్తిగత ఫోటోలు పాస్ వర్డ్‌లు షేర్ చేయకూడదని వివరించడం జరిగింది. అధెవిధముగా



పిల్లలు సైబర్ నేరాలకు గురైతే భయపడకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని లేదా పోలీసు శాఖ వారిని సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో మహేశ్వరం మండల పంచాయతీ అధికారి ఎన్, రవీందర్ రెడ్డి , మహేశ్వరం ఎస్సై రాఘవేంద్రర్ , మహేశ్వరం సీడీపీఓ శాంత , సిహెచ్ సంతోష్ కుమార్, ఏపీఎం , మహేశ్వరం గ్రామ ఉప సర్పంచ్ శ్రీ జొరల రమేశ్ , వార్డు సభ్యులు తింగిరికారి బేబీ, పోల్కం సునీత, ఆవులకాడి కిష్టమ్మ, స్వర్ణగంటి సంజీవ, మహమ్మద్ ఆజం, కడమోని స్వాతి, వత్తుల శాలిని, కాకి పరమేష్, దిద్దెల శ్రీశైలం, ఆకుల వీరిబాబు, సున్నం స్వప్నా, జటావత్ రుకేష్, రెవెళ్ళ చంద్రమౌళి, అంగన్వాడీ టీచర్లు, వివో మహిళలు, స్కూల్ పిల్లలు, గ్రామ పంచాయతి కార్యదర్శి సుజాత,గ్రామస్థులు పాల్గొనరు.

# ఇబ్రహీంపట్నం ప్రభుత్వ పాఠశాలలో బాలురే మెరుపులు, టాపర్‌గా శ్రీకర్





హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 29:-

ఇబ్రహీంపట్నం: ప్రభుత్వ పాఠశాలల్లోనూ ప్రతిభకు కొదవ లేదని మరోసారి నిరూపిస్తూ ఇబ్రహీంపట్నం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారు. ముఖ్యంగా ఈసారి బాలురే ఆధిపత్యం చాటుతూ ముందంజలో నిలిచారు. ఈ ఏడాది నిర్వహించిన పరీక్షల్లో పాఠశాల విద్యార్థి ఎం. శ్రీకర్ 573 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచాడు. అతని ప్రతిభకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రశంసలు కురిపిస్తున్నారు. రెండో స్థానంలో ఎం. రామ్ చరణ్ 568 మార్కులతో నిలవగా, మూడో స్థానంలో టోనీలాల్, రేహన్‌లు తలో 542 మార్కులతో ప్రతిభ కనబర్చారు. మొత్తం 96 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, వారిలో 87 మంది ఉత్తీర్ణత సాధించడం గమనార్హం. ఇది పాఠశాల బోధన ప్రమాణాలు, ఉపాధ్యాయుల కృషిని ప్రతిబింబిస్తోంది. ఉత్తీర్ణులలో బాలికలు 13 మంది మాత్రమే ఉండగా, అబ్బాయిలు 74 మంది ఉత్తీర్ణత సాధించడం విశేషంగా నిలిచింది.

విద్యార్థుల విజయంపై పాఠశాల ప్రిన్సిపల్ సంతోషం వ్యక్తం చేస్తూ, విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత, తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఫలితాల కోసం పాఠశాల తరఫున ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని చెప్పారు. స్థానిక ప్రజలు కూడా విద్యార్థుల విజయాన్ని అభినందిస్తూ, ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోవని ఈ ఫలితాలు చాటిచెప్పాయని పేర్కొన్నారు.

# బియ్యని జ్ఞానేశ్వర్ పదవీ విరమణ సభ ఘనంగా నిర్వహణ


**ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 29

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా దీర్ఘకాలం సేవలందించిన బియ్యని జ్ఞానేశ్వర్ పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సభ ఘనంగా జరిగింది. విశ్వవిద్యాలయాల బోధనేతర ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షుడిగా కూడా ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ, జ్ఞానేశ్వర్ విశ్వవిద్యాలయ అభివృద్ధికి, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన సేవలు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఈ వేడుకలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి కూడా పాల్గొని, జ్ఞానేశ్వర్ అందించిన సేవలను కొనియాడారు. ఉద్యోగుల హక్కుల కోసం ఆయన పోరాటం ఎప్పటికీ మర్చిపోలేనిదని పేర్కొన్నారు. పదవీ విరమణ సందర్భంగా జ్ఞానేశ్వర్ దంపతులకు ఘన సన్మానం నిర్వహించి, శుభాకాంక్షలు తెలిపారు. సహచరులు, స్నేహితులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయన సేవలను స్మరించుకున్నారు. సభలో భావోద్వేగ వాతావరణం నెలకొనగా, జ్ఞానేశ్వర్ తన సేవా కాలంలో అందరి సహకారం వల్లే ఈ స్థాయికి చేరుకున్నానని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంలో టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి తో పాటు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివిధ వివాహ వేడుకల్లో వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి





హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 29:-

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బుధవారం పలు ప్రాంతాల్లో నిర్వహించిన వివాహ శుభకార్యాల్లో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. వివిధ గ్రామాల్లో జరిగిన ఈ వేడుకలకు హాజరైన ఆయన, కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్న జంటలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి జీవితం సుఖసంతోషాలతో నిండిపోవాలని ఆకాంక్షించారు.

ప్రజలతో సన్నిహితంగా మెలుగుతూ, వారి కుటుంబ ఆనందాలలో భాగస్వామ్యం కావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వివాహ వేడుకల సందర్భంగా కుటుంబ సభ్యులతో ముచ్చటిస్తూ, స్థానిక సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై కూడా చర్చించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. అలాగే వివాహ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా కొనసాగాయి. స్థానిక ప్రజలతో అనుబంధాన్ని మరింత బలపరుచుకుంటూ, ప్రతి కుటుంబ శుభకార్యంలో పాలుపంచుకోవడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని పొందుతున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వేడుకలలో ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగారెడ్డి తో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యూచర్ సిటీ సీపీ సుధీర్ బాబు పదవీ విరమణ

**భావోద్వేగ క్షణాల్లో ముగిసిన సేవా ప్రయాణం**




హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 29:-ఇబ్రహీంపట్నం: ఫ్యూచర్ సిటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సుధీర్ బాబు బుధవారం రోజున ఘనంగా పదవీ విరమణ పొందారు. ఇబ్రహీంపట్నం మూడవ బెటాలియన్ వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమం హృదయాన్ని తాకేలా సాగింది. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని గౌరవ వందనం సమర్పించారు. సుదీర్ఘ సేవా కాలంలో తన కర్తవ్య నిబద్ధత, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలతో ప్రత్యేక గుర్తింపు పొందిన సుధీర్ బాబు, ఫ్యూచర్ సిటీ పోలీస్ వ్యవస్థను ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషించారు. రాష్ట్రంలో ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాలం పాటు "నెంబర్ వన్" స్థానంలో నిలవడంలో తన టీమ్ కృషి ప్రధాన కారణమని పేర్కొన్నారు."ఒక్క వ్యక్తి వల్ల కాదు... మనందరి కలిసికట్టుగా చేసిన పని వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయి" అంటూ సిబ్బందిని కొనియాడారు. ప్రతి పోలీసు సిబ్బంది కష్టాన్ని గుర్తుచేసుకుంటూ, వారి సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తన సేవా ప్రయాణంలోని ఎన్నో మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సుధీర్ బాబు భావోద్వేగానికి లోనయ్యారు. సహచరులతో గడిపిన క్షణాలు, ఎదుర్కొన్న సవాళ్లు, సాధించిన విజయాలు, ఒక్కసారిగా గుర్తుకొచ్చి కంటతడి పెట్టారు. కార్యక్రమంలో ఉన్నవారు కూడా ఆ క్షణాల్లో భావోద్వేగానికి లోనయ్యారు.పోలీసు అధికారులు మాట్లాడుతూ, సుధీర్ బాబు నాయకత్వంలో పనిచేయడం తమకు గౌరవంగా భావిస్తున్నారని తెలిపారు. ఆయన చూపిన మార్గదర్శకత్వం భవిష్యత్తులో కూడా పోలీస్ విభాగానికి ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. క్రమశిక్షణ, సేవా స్ఫూర్తి, ప్రజల భద్రతపై అంకితభావంతో సాగిన సుధీర్ బాబు సేవా ప్రయాణం ఈరోజుతో ముగిసినా, ఆయన ముద్ర మాత్రం పోలీస్ శాఖలో చిరస్థాయిగా నిలిచిపోతుందని సిబ్బంది పేర్కొన్నారు.

# సేవ చేయడంలోనే అనందం

**అన్నిదానాల్లో నీటి దానం గొప్పది**

**తెలంగాణ చాంబర్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్స్ అధ్యక్షుడు డాక్టర్ గీసులాల్ జైన్**



హైదరాబాద్, ఏప్రిల్ 29: అందరూ సేవాభావం అలవర్చుకుంటే సమాజం ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలంగాణ చాంబర్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అధ్యక్షుడు డాక్టర్ గీసులాల్ జైన్ తెలిపారు. నల్లకుంట శంకర మఠం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రంలో బుధవారం పాదచారులకు కొర్ర ఉప్మా, మంచినీరు, రస్నా, మజ్జిగ, అంబలిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నీటిదానం ఎంతో గొప్పదని, నిత్యం రద్దీగా ఉండే నల్లకుంట శంకరమఠం వద్ద వేసవికాలంలో మంచినీరు అందిస్తున్న నిర్వహకులను ఆయన అభినందించారు. చలివేంద్ర ప్రారంభించిన మార్చి 27వ తేదీ నుంచి గత 35 రోజులుగా నిరంతరాయంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహకులను ఆయన ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో గాయాత్రి మహిళా వాకర్స క్లబ్, నల్లకుంట, హ్యాపీ వాకర్స్ క్లబ్, బాగ్ లింగంపల్లి, అవోపా హైదరాబాద్ పాలక వర్గం ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఐదు రాష్ట్రాల్లో విజయంతో హ్యాట్రిక్

లక్నో,ఏప్రిల్ 29: పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత పోలింగ్‌లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని, గత ఎన్నికల తరహాలో కాకుండా ఎలాంటి భయాలు లేని వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రజాస్వామ్య పటిష్టతకు ఇది సంకేతమని తెలిపారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రజలంతా ఉత్సాహంతో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. మే 4న ఐదు రాష్ట్రాల్లో బీజేపీ గెలిచి హాట్రిక్ సాధించనుందని ధీమా వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని హోర్దోయిలో 'గంగా ఎక్స్‌ప్రెస్‌వే'ను ప్రధాని బుధవారంనాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన బెంగాల్‌లో జరుగుతున్న పోలింగ్‌ను ప్రస్తావించారు. 'బెంగాల్‌లో ప్రస్తుతం రెండో విడత పోలింగ్ జరుగుతోంది. ఓటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నట్టు తెలుస్తోంది. మొదటి విడతలో మాదిరిగానే ప్రజలు పెద్దఎత్తున ఓటింగ్‌లో పాల్గొంటున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద భారీ క్యూలు కనిపిస్తున్న ఫోటోలు సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి. గత ఆరేడు దశాబ్దాల్లో ఎవరూ ఊహించని విధంగా భయరహిత వాతావరణంలో ఓటింగ్ జరుగుతోంది. ఓటింగ్ ముగియడానికి మరికొద్ది గంటలే ఉన్నాయి. ప్రజలు ఇదే ఉత్సాహంతో ప్రజాస్వామ్య పండుగలో పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరుతున్నాను అని మోదీ అన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, గుజరాత్ మున్సిపల్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన బీజేపీ ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లోనూ గెలిచి హ్యాట్రిక్ సాధించనుందని ప్రధాని ధీమా వ్యక్తం చేశారు.

మే 4న ఫలితాలతో అభివృద్ధి భారత్ సంకల్పానికి మరింత బలం చేకూరనుందని చెప్పారు. 594 కిలోమీటర్ల పొడవైన 'గంగా ఎక్స్‌ప్రెస్‌వే'ను బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆధిత్యనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. గంగా మాత ఆశీర్వాదంతో ఎక్స్‌ప్రెస్‌వే ప్రాజెక్ట్ సాకారమైందని అన్నారు. గంగా ఎక్స్‌ప్రెస్‌వేను యూపీ అభివృద్ధికి కొత్త జీవన రేఖగా ఆయన అభివర్ణించారు. పశ్చిమ బెంగాల్‌లో భారీ ఆధిక్యంతో బీజేపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాగా, సుమారు 36,230 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో గంగా ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం జరిగింది. భారతదేశపు అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు ప్రాజెక్టులలో గంగా ఎక్స్‌ప్రెస్‌వే కూడా ఒకటి. ఉత్తరప్రదేశ్‌లో అత్యంత పొడవైన ఎక్స్‌ప్రెస్‌వే ఇదే కావటం విశేషం. గంగా ఎక్స్‌ప్రెస్‌వే ఆరు లైన్‌ల యాక్సెస్-కంట్రోల్డ్ కారిడార్. 8 లైన్ల వరకు విస్తరించుకునే అవకాశం ఉంది. 12 జిల్లాల గుండా.. మీరట్ నుంచి ప్రయాగ్‌రాజ్ వరకు ఈ ఎక్స్‌ప్రెస్‌వే విస్తరించి ఉంది. ఇది కేవలం ఒక రహదారిగానే కాకుండా.. పారిశ్రామిక, లాజిస్టిక్స్, అభివృద్ధి కారిడార్‌గా పనిచేయాలనే భారీ లక్ష్యంతో రూపొందించబడింది. గంగా ఎక్స్‌ప్రెస్‌వేలోని నాలుగు సెక్షన్లలో మూడింటిని అదానీ గ్రూప్ నిర్మించింది.


## గుర్తింపు సంఘం ఏ.ఐ.టి.యు.సి యూనియన్ తో 17 వ స్ట్రక్చర్ మీటింగ్



హైదరాబాద్ ఎస్టేట్ మంచిర్యాల

మంచిర్యాల జిల్లా సింగరేణి కార్మికుల పలు సమస్యలపై జి.ఎం ఎన్ . రాధాకృష్ణ అధ్యక్షతన మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఈ రోజు గుర్తింపు కార్మిక సంఘం ఏ.ఐ.టి.యు.సి మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, రామకృష్ణపూర్ సెక్రటరీ అక్బర్ అలీ, మరియు ఏ.ఐ.టి.యు.సి నాయకులతో నిర్మాణాత్మక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశం లో జి.ఎం ఎన్ .రాధాకృష్ణ గుర్తింపు సంఘం నాయకులతో మాట్లాడుతూ సంస్థ అభివృద్ధిలో ఉత్పత్తి ఉత్పాదకత లో కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకమైనది అని సింగరేణి సంస్థ ఉత్పత్తి మరియు ఉత్పాదకతలోనే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి కూడా ఎక్కువ ప్రదాన్యతను ఇస్తుంది అని తెలిపారు. ఈ సందర్భంగా గడిచిన సమావేశంలో జరిగిన పనుల యొక్క పురోగతి గురించి చర్చించారు. ఈ సందర్భంగా జి.ఎం ఎన్ .రాధాకృష్ణ మాట్లాడుతూ గుర్తింపు సంఘం నాయకులు ప్రస్తావించిన పనులను పరిష్కరించవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు, ఇప్పటి వరకు ఏవిధముగా ఉత్పత్తి లక్ష్య సాధనలో సహకరించారో ఇక ముందు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యస్ కె గ్రూప్ ఏజెంట్ అబ్దుల్ ఖాదీర్, డీజీఎం పర్సనల్ అశోక్, డీజీఎం ఐ ఈ డి కిరణ్ కుమార్, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి జా, ఏరియా స్టోర్స్ డీ.జీ.ఎం ఈ అండ్ ఎం.సురేష్, డీజీమ్ వర్క్ షాప్ ఈ ఒఎం దూప్ సింగ్,డి.వై.పి.ఎం సందీప్, సివిల్ ఎస్.ఇ శ్రీధర్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రవి, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు కంది శ్రీనివాస్, ఏఐటీయూసీ జి.ఎం స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సి.వి రమణ, సీనియర్ అధికారులు, ఏఐటీయూసీ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర టియుఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నరసింహారెడ్డి



( హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి ఏప్రిల్ 29:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలు కందుల సమతా ప్రకాష్ తమ్ముడి వివాహం సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు తెలంగాణ రాష్ట్ర టియుఎఫ్ఐటిసి చైర్మన్ నరసింహ రెడ్డి ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల యాదయ్య మహేశ్వరం నియోజకవర్గ మహిళా జనరల్ సెక్రెటరీ అందుగల ప్రభావతి గబుర్ నగర్ ఇందిరమ్మ కమిటీ మెంబర్ సభ్యులు శ్యామ్ తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది

## కన్న తండ్రి బాధ గురించి మాట్లాడే "పెంపుడు బ్యాచ్"కు సూటి ప్రశ్నలు:



( హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి ఏప్రిల్ 29: రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రం లోని తెలంగాణ రాష్ట్రసేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగా రెడ్డి..నిలదీత "కన్న తండ్రి మనసు బాధపడుతుంది" అంటూ రాజకీయాల కోసం మొసలి కన్నీరు కారుస్తున్న బిఆర్ఎస్ నాయకులకు, వారి అనుయాయులకు తెలంగాణ రాష్ట్రసేన అధ్యక్షులు కప్పాటి పాండురంగా రెడ్డి కొన్ని పదునైన ప్రశ్నలు సంధించారు. పెంపుడు జంతువుల్లా యజమానుల మెప్పు కోసం మొరిగే వారు, ఈ క్రింది వాస్తవాలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.సస్పెన్షన్ వేటు వేసినప్పుడు తండ్రి ప్రేమ ఏమైంది?: సొంత బిడ్డ కవితమ్మను పార్టీ నుండి సస్పెండ్ చేసినప్పుడు, ఒక తండ్రిగా కేసీఆర్ కనీసం బాధ అనిపించలేదా? ఆ నిర్ణయం తీసుకున్నప్పుడు తండ్రి మనసు ఎక్కడకు పోయింది?

?దుబాయ్‌లో ఉండే కొందరు కేటుగాళ్లు కవితమ్మను అనరాని మాటలు అంటుంటే, సాక్షాత్తు తండ్రిగా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ కి బాధ కలగలేదా? ఎందుకు వారిపై చర్యలు తీసుకోలేదు?? కేవలం రాజకీయ కక్షతో కవితమ్మను 6 మాసాల పాటు తీహార్ జైల్లో పెట్టినప్పుడు, ఆ తండ్రి మనసు విలవిల లాడలేదెందుకు? కన్న కూతురు జైలు పాలవుతుంటే కనీసం స్పందించలేని నిస్సహాయతకు కారణమేంటి??: "నా మీద కుట్రలు జరుగుతున్నాయి" అని కవితమ్మ స్వయంగా బిఆర్ఎస్ భవన్‌లోనే ఆవేదన వ్యక్తం చేసినప్పుడు, ఆ మాటలు విన్న కేసీఆర్ కి బాధ కలగలేదా? "అన్నకు రాఖీ కట్టడానికి వస్తున్నా" అని చెల్లెలు చెబుతుంటే, ఆమెను చూడకుండా పారిపోయిన కేటీఆర్‌ను చూసి ఒక తండ్రిగా కేసీఆర్ ఎందుకు బాధపడలేదు? ఇది ఏ రకమైన కుటుంబ అనుబంధం?? సొంత ఇంటి అల్లుడి ఫోన్‌నే ట్యాపింగ్ చేయించినప్పుడు, ఆ తండ్రికి లేదా ఆ మామకు అల్లుడిపై కనీస నైతిక బాధ అనిపించలేదా?తీన్మార్ మల్లన్న లాంటి వ్యక్తులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నప్పుడు, తన బిడ్డ గౌరవానికి భంగం కలుగుతుంటే కేసీఆర్ ఎందుకు మౌనంగా ఉన్నారు?

?ఇన్ని అవమానాలు, ఇన్ని కుట్రలు కళ్ళముందే జరుగుతున్నా, కనీసం స్పందించలేకపోతున్నానని కేసీఆర్ ఎప్పుడైనా బాధపడ్డారా?"నిజమైన బాధ బిడ్డ జైలుకు వెళ్ళినప్పుడు ఉండాలి, సొంత పార్టీలోనే అవమానాలు ఎదురైనప్పుడు ఉండాలి. అంతేకానీ, రాజకీయ లబ్ధి కోసం ఇప్పుడు 'తండ్రి మనసు' అంటూ డ్రామాలు ఆడటం ఆపాలి. పైన అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం బిఆర్ఎస్ నాయకులకు ఉందా?" అని కప్పాటి పాండురంగా రెడ్డి సవాల్ విసిరారు.కప్పాటి పాండురంగా రెడ్డి తెలంగాణ రాష్ట్రసేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు.

## పెంజర్ల శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయానికి ఆవు,దూడ అందజేత

**దాత నల్లచెరువు తాండ దన్నాడ వెంకటేష్ యాదవ్**



( హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి ఏప్రిల్ 29:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రం లోని నల్ల చెరువు తండకు చెందిన దాత దన్నాడ వెంకటేష్ యాదవ్.... కొత్తూరు మండలంలో పెంజర్ల శ్రీ స్వయంభు అనంతపద్మనాభ స్వామి ఆలయానికి మహేశ్వరం మండలం నల్లచెరువు తాండకు చెందిన దాత దన్నాడ వెంకటేష్ యాదవ్ ఆవు,దుడను ఆలయ కమిటీ చైర్మన్ బెజవాడ అనిత రెడ్డి,మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతో ప్రసిద్ధిగాంచిన అనంత పద్మనాభ స్వామి ఆలయానికి అందజేసినందుకు ఆయన ఎంతో సంతోషపడ్డారు. ఈ కార్యక్రమంలో పాత్లావత్ సందీప్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.వెంకటేష్ యాదవ్ కుటుంబానికి ఆ పద్మనాభ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు కోరుకున్నారు

## పుస్తె మెట్టెలు బహుకరణ సర్పంచ్ దేశపాగ నరసింహ

**పదవిలో ఉన్నంతకాలం గ్రామంలో ఎవరు పెళ్లి చేసుకున్న పుస్తెమెట్టలు అందజేస్తాను= సర్పంచ్ దేశపాగ నరసింహా**




( హైదరాబాద్ స్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి ఏప్రిల్ 29:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నందు పల్లి గ్రామంలో సర్పంచ్ దేశపాగ నరసింహం మాట్లాడుతూ.. గ్రామంలో ఆడపడుచులు మరియు పురుషులు ఎవరైనా సరే శుభకార్యానికి నేను సైతం అంటూ ముందుకు వచ్చి ప్రతి ఒక్కరికి పుస్తె మెట్టెలు బహుకరిస్తున్న సర్పంచ్.. గ్రామ ప్రజలు పెద్దలు గ్రామ సర్పంచిని అభినందించారు ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేయాలని కొనియాడారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పెద్దలు కుటుంబ సభ్యుల సమక్షంలో పుస్తెమెట్టలు అందజేయడం జరిగిందని సర్పంచ్ తెలియజేయడం జరిగింది

## మహేశ్వరం మోడల్ స్కూల్ విద్యార్థుల ఘన విజయం



( హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి ఏప్రిల్ 29: రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో..పదవ తరగతి ఫలితాల్లో మహేశ్వరం మోడల్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభను ప్రదర్శించారు. మొత్తం 108 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, అందులో 93 మంది ఉత్తీర్ణులయ్యారు.పాఠశాలలో కొర్ర అక్ష 549 మార్కులతో ప్రథమ స్థానాన్ని సాధించి టాపర్‌గా నిలిచింది. అలాగే ఏడుగురు విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం విశేషం. భాషమోని శివాని 532, చెన్నం ఈనోశ్ 525, వడ్య యశోద 507, ఇస్లావత్ గాయత్రి 507, పాలోజీ బిందు శ్రీ 507, కుమ్మరి దీక్షిత 506 మార్కులు సాధించి మెరుగైన ఫలితాలు నమోదు చేశారు.

## టెన్త్ లో 410 మార్కులు సాధించిన దానప్ప గారి గీత మాధురి



హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి దానప్ప గారి చంద్రశేఖర్ మహేశ్వరం మండల్ కేంద్రంలో గర్ల్స్ హై స్కూల్ లో పదవ తరగతి ఫలితాల్లో మహేశ్వరం గ్రామానికి చెందిన దానప్ప గారి గీత మాధురి, 410 మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించడంతో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు , ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులు చంద్రశేఖర్ సుమలత, మాట్లాడుతూ విద్యార్థుల ఉత్తమ ఫలితాలు సాధించి విద్యా సంస్థకు గురువులకు తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని తల్లిదండ్రులు ఆశిస్తున్నారు, ఇకముందు కాలేజీలలో కూడా ఉత్తమ ర్యాంకు తో పాటు, ఉత్తమ ఫలితాలు సాధించి, అందరికీ ఆదర్శంగా నిలవాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు,



# హనుమకొండ గాంధీ నగర్ లో భక్తి, ఐక్యత, సంస్కృతి కలిసిన హిందూ ధర్మ సమ్మేళనం

- ముఖ్య అతిథిగా అధ్యక్షులు, ఛత్రపతి శివాజీ
- యువసేన, భాగ్యనగర్, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త
- శ్రీశ్రీశ్రీ బైలూరి యోగేష్ ప్రభు గురూజీ
- వేలాదిగా తరలివచ్చిన హిందూ ధర్మ పరిరక్షకులు
- భారీ జనసంద్రం మధ్య హిందూ ధర్మ సమ్మేళనం విజయవంతం

హనుమకొండ, ఏప్రిల్ 29:
భక్తి భావం, హిందూ సమాజ ఐక్యత, భారతీయ సంస్కృతి వైభవం ప్రతిబింబించేలా నిర్వహించిన హిందూ ధర్మ సమ్మేళనం హనుమకొండలో అంగరంగ వైభవంగా జరిగింది. మంగళవారం హనుమకొండ గాంధీ నగర్ లోని జై శ్రీరాం జంక్షన్ వద్ద హిందూ ధర్మ సమ్మేళన కార్యక్రమం హిందూ ధర్మ సమ్మేళన సమితి అధ్యక్షులు డాక్టర్ అలగటి సమ్మిరెడ్డి అధ్యక్షతన హిందూ ధర్మ సమ్మేళన కార్యక్రమం శోభాయమానంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీశ్రీశ్రీ బైలూరి యోగేష్ ప్రభు గురూజీ హాజరయ్యారు. ఈ సందర్భంగా యోగేష్ ప్రభు గురూజీకి కరతాళ ధ్వనుల మధ్య ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక సమావేశంలో యోగేష్ ప్రభు గురూజీ మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం ప్రపంచానికి మార్గదర్శకమని అన్నారు. హిందూ ధర్మంలో ఉన్న విలువలు, నైతికత, సేవాభావం, కుటుంబ వ్యవస్థ, ప్రకృతి పట్ల గౌరవం వంటి అంశాలు సమాజాన్ని సుస్థిరంగా నిలబెడతాయని పేర్కొన్నారు.

ప్రస్తుత కాలంలో యువత భారతీయ సంప్రదాయాలను, సంస్కృతిని, వేదాలు, పురాణాలు, ఉపనిషత్తులలోని జ్ఞానాన్ని తెలుసుకొని ఆచరించాలని సూచించారు. భవిష్యత్ తరాలకు ధర్మబోధ అవసరమని, ప్రతి ఇంట్లో సనాతన విలువలు పెంపొందించాలని అన్నారు. హిందూ ధర్మం ఎప్పుడూ మానవత్వాన్ని, ప్రేమను, సహనాన్ని బోధిస్తుందని తెలిపారు. సమాజంలో పెరుగుతున్న అసహనం, అనైతికత, కుటుంబ బంధాల బలహీనత వంటి సమస్యలకు ఆధ్యాత్మికతే పరిష్కారమని గురూజీ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ నిత్య ప్రార్థన, ధ్యానం, యోగా, సేవా కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా మానసిక ప్రశాంతతతో పాటు సమాజానికి ఉపయోగపడగలరని చెప్పారు. హిందూ దేవాలయాలు కేవలం పూజా స్థలాలు మాత్రమే కాకుండా సంస్కృతి కేంద్రాలుగా, సేవా కేంద్రాలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ధర్మాన్ని కాపాడటం అంటే కేవలం ఆచారాలు పాటించడం మాత్రమే కాకుండా, సత్యం, నీతి, కరుణ, పరస్పర గౌరవం పాటించడమని స్పష్టం చేశారు.

దేశ సమగ్రత, సంస్కృతి పరిరక్షణ, యువతలో దేశభక్తి పెంపొందించడంలో హిందూ ధర్మం కీలక పాత్ర పోషిస్తుందని గురూజీ అన్నారు. సమాజ శ్రేయస్సు కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.


హిందూ ధర్మ సమ్మేళన సమితి అధ్యక్షులు డాక్టర్ అలగటి సమ్మిరెడ్డి వ్యాఖ్యలు

హిందూ ధర్మం ఎప్పుడూ మానవత్వాన్ని, ప్రేమను, పరస్పర గౌరవాన్ని బోధిస్తుందని, సమాజంలో శాంతి నెలకొనాలంటే ఆధ్యాత్మికతకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. ప్రతి ఇంట్లో సంస్కారవంతమైన వాతావరణం ఏర్పడితేనే సమాజం సుసంపన్నంగా మారుతుందని తెలిపారు.

హిందూ ధర్మ సమ్మేళనం ద్వారా పండితులు, ఆధ్యాత్మికవేత్తలు, సామాజిక నాయకులు ఒకే వేదికపైకి వచ్చి ధర్మ పరిరక్షణకు కార్యాచరణ రూపొందించడం సంతోషకరమని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహించి యువతను ధార్మిక మార్గంలో నడిపించాలని పిలుపునిచ్చారు.

సీనియర్ అడ్వకేట్, హన్మకొండ జిల్లా డిప్యూటి డిఫెన్స్ కౌన్సిల్, రాష్ట్ర సేవికా సమితి జిల్లా కార్య నిర్వాహకురాలు వ్యాఖ్యలు

హిందూ ధర్మం భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పునాది అని పేర్కొన్నారు. సనాతన ధర్మం మానవాళికి సత్యం, ధర్మం, సేవ, కరుణ, సహనం వంటి ఉన్నత విలువలను బోధించిందని అన్నారు. హిందూ ధర్మ సమ్మేళనం నిర్వహణ ద్వారా సమాజంలో ధార్మిక చైతన్యం పెంపొందించడంతో పాటు యువతలో సంస్కృతి పట్ల అవగాహన కల్పించవచ్చని తెలిపారు. ఆధునిక కాలంలో మన మూలాలను మరవకుండా సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రత్యేకంగా మహిళలు కుటుంబ వ్యవస్థను నిలబెట్టే శక్తిగా ఉన్నారని, ఇంటి నుంచి సంస్కారవంతమైన సమాజ నిర్మాణం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. మహిళలు ధార్మిక, సామాజిక, సేవా కార్యక్రమాలలో ముందుండి సమాజానికి మార్గనిర్దేశం చేయాలని పిలుపునిచ్చారు.




రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, వరంగల్ విభాగ్ ప్రచారక్ ప్రధాన వక్త కడమంచి విఘ్నేష్ వ్యాఖ్యలు

హిందూ ధర్మం భారతీయ సంస్కృతికి, జాతీయ చైతన్యానికి మూలాధారమని పేర్కొన్నారు. సనాతన ధర్మం వేల సంవత్సరాలుగా ప్రపంచానికి శాంతి, సహనం, సేవాభావం, మానవతా విలువలను అందించిందని అన్నారు. ప్రస్తుత కాలంలో హిందూ సమాజం ఐక్యంగా నిలిచి ధర్మ పరిరక్షణ కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. హిందూ ధర్మ సమ్మేళనం వంటి కార్యక్రమాలు సమాజంలో చైతన్యం కలిగించడమే కాకుండా యువతలో దేశభక్తి, సంస్కృతి పట్ల గౌరవం పెంపొందించేందుకు దోహదపడతాయని తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలు, పండుగలు, కుటుంబ వ్యవస్థ ప్రపంచానికి ఆదర్శమని పేర్కొంటూ, వాటిని కాపాడి భవిష్యత్ తరాలకు అందించడం ప్రతి హిందువు బాధ్యత అని అన్నారు. అంతకు ముందు హిందూ ధర్మ సమ్మేళన వేదికపై సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమనంతరం యోగేష్ ప్రభు గురూజీ తో పాటు వక్తలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, ప్రధాన కార్యదర్శి దుగ్యాల వేణుగోపాలరావు, నిర్వహణ కార్యదర్శి చిట్టి రెడ్డి తిరుపతిరెడ్డి, ఆయా కాలనీల అధ్యక్షులు చెటుకు వెంకట రాజిరెడ్డి, మందల కృష్ణారెడ్డి, వీరమనేని సోమేశ్వరరావు, పల్లెపాటి సమ్మిరెడ్డి, తోట సమ్మయ్య, దేవి రెడ్డి అంజిరెడ్డి, బోద్దిరెడ్డి గోపాల్ రెడ్డి, జోగు మూర్తి, కోశాధికారి మాడిశెట్టి వీరేందర్, ఆయా కాలనీల



ఉపాధ్యక్షులు చింతా శ్రీనివాస్ రావు, కన్నెబోయిన బుచ్చయ్య, చాతరబోయిన వెంకన్న యాదవ్, పత్తి దేవేందర్ రెడ్డి, సుధాకర్ స్వామి, కొలను వెంకటరాజిరెడ్డి, మంద సర్వోత్తమ్ రెడ్డి, కర్ర శ్రీనివాస్ రెడ్డి, పూజారి మనోజ్ కుమార్ గౌడ్, ఎర్ర రాజిరెడ్డి, నోముల మల్లారెడ్డి, ఈగ రాజుకుమార్, వైద్యుల రామ్ రెడ్డి, వెలిశెట్టి వెంకటాద్రి, కార్యదర్శులు బూర రాంచందర్, పాలవలస వెంకటరమణ, ఎండవెల్లి కిషన్ రెడ్డి, తోకల జయపాల్ రెడ్డి, నాగపురి సమ్మయ్య, కందుల సమ్మయ్య, మండల కనకయ్య, తోకల జనార్దన్ రెడ్డి, జాగరణ సమితి నాయకులు, కార్యవర్గ సభ్యులు, మహిళా సమితి నాయకురాళ్ళు, మేదర సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోరుట్ల రమేష్, ఆయా కాలనీవాసులు, మహిళా మణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టెన్త్ ఫలితాలలో "మార్మోగిన మాస్టర్ జీ"

- ఉమ్మడి వరంగల్ జిల్లాలో మాస్టర్ జీ టాప్
- 580 మార్కులతో విజేత గా నిలిచిన విద్యాసంస్థ
- 550 పైగా మార్కులు సాధించిన 29 మంది విద్యార్థులు
- 500 పైగా మార్కుల తో 87 మంది విద్యార్థులు
- విద్యార్థుల ప్రతిభను అభినందించిన మాస్టర్ జీ గ్రూప్ ఆఫ్
- స్కూల్స్ అధినేత సుందర్ రాజ్ యాదవ్
- స్వీట్ పంపిణీ చేసి సంబరాలు చేసిన సిబ్బంది
- అధ్యాపక వర్గాన్ని ప్రశంసించిన సుందర్ రాజ్ యాదవ్

హనుమకొండఏప్రిల్ 29
పదోవతరగతి ఫలితాల్లో మాస్టర్ జీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచి, అత్యుత్తమ మార్కులతో మాస్టర్ జీ కీర్తిని దశదిశలా చాటారు....పాఠశాల విద్యార్థులు సాధించిన ర్యాంకుల పట్ల మేనేజ్మెంట్ తో పాటు అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేశారు......కుంభ శ్రేష్టి నిధి 580 మార్కులు ,సయ్యద్ బుష్రా లోరీన్ 579, దీక్షా గంగోత్రి 575,ఉమ్మె హబీబా 574,చిలగాని లాస్య 573,ఉప్పు గీతిక 572,సోమ హన్సిక 567,జీ. శ్రీశాంత్ రెడ్డి 567 ,శ్రీలయ 566 మార్కులు సాధించారు...పరీక్షలకు హాజరైన 146 మంది విద్యార్థులలో, ఏకంగా 29 మందికి 550 పైగా మార్కులు,87 మంది విద్యార్థులు




580 మార్కులు సాధించిన విద్యార్థి శ్రేష్టనిధిని అభినందిస్తున్న మాస్టర్ జీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సుందర్ రాజు యాదవ్

500 పైచిలుకు మార్కులు సాధించి రికార్డు సృష్టించారు...అంకితభావంతో చదివిన విద్యార్థులు, వారికి దిశానిర్దేశం చేసిన ఉపాధ్యాయుల కృషితో అత్యుత్తమ మార్కుల సాధించామని మాస్టర్ జీ విద్యాసంస్థల చైర్మన్, కాకతీయ కార్బన్ డెవలప్మెంట్ అథారిటీ మాజీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ అన్నారు... టెన్త్ ఫలితాలో రాణించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు... విద్యార్థులు సాధించిన ఈ విజయం మా పాఠశాల నాణ్యమైన విద్యాబోధనకు నిదర్శనం. అన్నారు..కష్టపడి చదివి టాప్ మార్కులు సాధించిన విద్యార్థులకు, వారికి వెన్నుదన్నుగా నిలిచిన తల్లిదండ్రులకు, నిరంతరం






శ్రమించిన ఉపాధ్యాయులకు హృదయపూర్వక అభినందనలు అన్నారు....రాబోయే రోజుల్లో కూడా ఇదే విధమైన నాణ్యమైన విద్యను అందిస్తూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తామని మాస్టర్ జీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రజల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటాం: ఎన్‌హెచ్‌ఆర్‌సి నేతలు

## సిద్దిపేటలో జాతీయ మానవ హక్కుల కమిటీ నూతన కార్యవర్గ సమావేశం

సిద్దిపేట ఏప్రిల్ 29హక్కుల పరిరక్షణలో ముందుండి పనిచేస్తామని ఎన్‌హెచ్‌ఆర్‌సి నేతలు స్పష్టం చేశారు.సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో జాతీయ మానవ హక్కుల కమిటీ నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించి, కొత్తగా నియమితులైన సభ్యులను పరిచయం చేశారు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య సూచన మేరకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నెమలి సుభాష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కార్తీక్ రెడ్డి, ఉపాధ్యక్షులు గుడిసె ప్రభు రాజ్ మాట్లాడుతూ, కొత్తగా నియమితులైన సభ్యుల పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలకు న్యాయం అందించడమే తమ ముఖ్య లక్ష్యమని, ప్రతి సామాన్య పౌరుడి హక్కులను కాపాడేందుకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని తెలిపారు.మానవ హక్కుల పరిరక్షణలో కమిటీ విధి విధానాలను ప్రజలకు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరింత చురుకుగా సేవలు అందిస్తామని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో జిల్లా స్థాయి సభ్యులు జాయింట్ సెక్రటరీ చంద్రం, దానబోయిన శంకర్, సోషల్ ఆర్గనైజర్ శంకర్ పోతురాజు, అధికార సలహాదారు నాగపూజ, సలహాదారులు సంపత్ ఎర్రవెల్లి (అడ్వకేట్), బోయ రాములు పాల్గొన్నారు.

అలాగే సిద్దిపేట టౌన్ కమిటీ సభ్యులుగా అధ్యక్షురాలు శ్రీమల సునీత, ఉపాధ్యక్షులు రామ్ గోపాల్ చారి, జాయింట్ సెక్రటరీలు వెంకట్ లక్ష్మి, సుజాత, సోషల్ ఆర్గనైజర్ శివరాజ్, సలహాదారు బాలనర్సు హాజరయ్యారు.చిన్నకోడూరు మండల కమిటీ సభ్యులుగా అధ్యక్షుడు రాజేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు నారాయణ,




ప్రధాన కార్యదర్శి భానుచందర్, జాయింట్ సెక్రటరీ మహంకాళి ఎల్లయ్య పాల్గొన్నారు.

# జ్ఞాన భాగస్వామ్య ప్రవర్తనే ఉపాధ్యాయుల కొలమానం



వరంగల్ ఏప్రిల్ 29
జ్ఞాన భాగస్వామ్య ప్రవర్తన ఉపాధ్యాయుల కొలమానమని ఓయాసిస్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జె.ఎస్.పరం జ్యోతి అన్నారు. కాశ్మీర్ లోని సెంట్రల్ విశ్వవిద్యాలయంలో శ్రీనగర్ శ్రీ కుశాల్ దాస్ విశ్వవిద్యాలయంలో ఎం.ఈ.డి మరియు బి.ఈ.డి విద్యార్థులకు మారుతున్న విద్య వ్యవస్థ పై ఉపాధ్యాయుల నైపుణ్యం అనే అంశంపై ప్రసంగించారు విద్య వ్యవస్థ తరతరాల మధ్య ఉన్నత వర్గ చలన శీలతను నిర్మిస్తుందని వేగవంతమైన ఆర్థిక అభివృద్ధిని సాధించడానికి విద్య ఒక సాధనమని తెలిపారు. విద్యా వృద్ధి మధ్య తరతరాల సంబంధాలు అనేక మార్గాల ద్వారా పని చేయగలవని వివరించారు. సామాజిక సంబంధాలు జ్ఞానం అనుభవానికి లభించే సంపదని విద్యార్థులకు మార్గ నిర్దేశం చేయడానికి వారికి బోధించడం ఉపాధ్యాయుల పాత్ర గణనీయమని వివరించారు. తరగతి మూలం తరగతి గమ్యం విద్య అనే బహుపద చరరాశులలో అన్నింటి మధ్య పరస్పర చర్యలను పరిగణలోకి తీసుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో వై ఛాన్సలర్ ప్రొఫెసర్ రవీందర్ నాథ్ , డీన్ అకాడమీ ఇంచార్జ్ ప్రొఫెసర్ సాహిద్ రసూల్, డీన్.ఎస్.ఓ ఈ. సయ్యద్ జాఫర్, అహ్మద్ ఇలాని, పరీక్షల నియంత్రణ అధికారి నసీమా, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు..

## దర్శకుడు, జర్నలిస్ట్ రఘురామ్ హఠాన్మరణం

హైదరాబాద్,ఏప్రిల్ 29 తెలుగు చలనచిత్ర పరిశ్రమలో మరో విషాదం చోటుచేసుంది. ప్రముఖ దర్శకుడు, సీనియర్ జర్నలిస్ట్ బండి రఘురామ్ ( 56) కన్నుమూశారు. హైదరాబాద్ మధురానగర్ లో నివాసముంటున్న ఆయన.. మంగళవారం వాకింగ్ చేస్తుండగా అకస్మాత్తుగా గుండెపోటు రావడం తో అక్కడికక్కడే కుప్పకూలిపో యారు. వెంటనే బంధువులు, సన్నిహితు లు ఆస్పత్రికి తరలించినప్పటికీ, అప్ప టికే ఆయన తుదిశ్వాస విడిచినట్లు వైద్యులు ధ్రువీకరించారు. జగిత్యాల జిల్లాకు చెందిన బండి రఘురామ్ కేవలం సినీ దర్శకుడే కాదు.

# పాత్ర కోసం రిస్క్‌కు వెనకాడని రష్మిక

పాత్ర కోసం ఎంత రిస్క్ అయినా తీసుకునే కథానాయికల్లో రష్మిక ముందు వరుసలో ఉంటారు. తాజాగా ఆమె మరోసారి నటనపై తనకున్న నిబద్ధతను చాటుకున్నారు. తాను నటిస్తోన్న 'మైసా' కోసం మునుపెన్నడూ లేనివిధంగా కష్టపడుతున్నారు. యదార్థ సంఘటనల ఆధారంగా రూపొందుతున్న ఈ చిత్రంలో రష్మిక గోండు తెగకు చెందిన మహిళగా కనిపించనున్నారు. ఈ సినిమా కోసం ఆమె చేసిన సవాలుతో కూడిన స్టంట్స్ గురించి 'మైసా' డైరెక్టర్ రవీంద్ర పుల్లె తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. రష్మిక పోషిస్తున్న పాత్ర పేరు 'మైసా'. చాలా ప్రభావవంతమైన పాత్ర. ఆమె ప్రదర్శించే కోపం, ఆవేశం ఈ సినిమాకు హైలైట్. ఇటీవలే కేరళలోని అతిరపల్లి జలపాతం వద్ద ఒక క్లిష్టమైన యాక్షన్ సీన్ చిత్రీకరించాం. రష్మిక డూప్ లేకుండా 80 అడుగుల ఎత్తు నుంచి దూకారు. ఆ సమయంలో ఆమె చేతులకు, కాళ్లకు గాయాలయ్యాయి. అయినా విరామం తీసుకోకుండా షూటింగ్‌లో పాల్గొన్నారు. ఆమె నిబద్ధత చూసి చిత్రబృందమంతా ఆశ్చర్యపోయిందని తెలిపారు. ఈ చిత్రం కోసం అంతర్జాతీయ స్టంట్ కొరియోగ్రాఫర్ కెచా ఖంపక్డీ ఆధ్వర్యంలో రష్మిక శిక్షణ పొందినట్లు డైరెక్టర్ వెల్లడించారు. బ్యాంకాక్‌లో వారం రోజుల పాటు ప్రతిరోజూ 8 గంటల పాటు కఠినమైన యుద్ధ విద్యలను నేర్చుకున్నట్లు తెలిపారు. మార్షల్ ఆర్ట్స్, గిరిజన పోరాట పద్ధతులను కలిపి ఈ సినిమా కోసం ఓ కొత్తతరహా యాక్షన్ శైలిని డిజైన్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.




# వారణాసికి ప్రపంచ మార్కెట్




అగ్ర దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి తన సినిమాలతో పాన్ ఇండియా సహా... మరెన్నో సరికొత్త మార్కెట్లకి దారి వేశారు. ఆ దారి తెలుగు సినిమాలకు గత కొన్నేళ్లుగా రాచబాటగా మారింది. 'బాహుబలి' సినిమాల తర్వాత జపాన్ సహా ఎన్నో దేశాల్లో తెలుగు సినిమాలపై ఆసక్తి పెరిగింది. ఇప్పుడు అదే తరహాలో మరిన్న దేశాల్లో వారణాసిని తీసుకెళ్లేలా దర్శకుడు రాజమౌళి ప్లాన్ వేస్తున్నారు. మార్కెట్‌ను పెంచుకోవడం లక్ష్యంగా ప్రణాళికలు వేస్తున్నారు. వారణాసి' సినిమాతో మరిన్ని కొత్త మార్కెట్లనీ కొల్లగొట్టాలనే ప్రణాళికల్ని ఆ చిత్రబృందం సిద్ధం చేసింది. ముఖ్యంగా దక్షిణ అమెరికాతోపాటు, లాటిన్ అమెరికా దేశాల మార్కెట్‌పైన గురిపెట్టినట్టు తెలుస్తోంది. 'వారణాసి' కథ కూడా పలు దేశాల్లో ముడిపడినది కావడం, కథానాయకుడు ప్రపంచాన్ని చుట్టే సాహసికుడు కావడంతో... మరిన్ని కొత్త దేశాలకు, కొత్త మార్కెట్లకీ ఈ సినిమాని తీసుకెళ్లాలనే ప్రణాళికలతో 'వారణాసి' బృందం ఉంది. అందులో భాగంగానే ఇటీవల మెక్సికోలో జరిగిన కామిక్ కాన్‌లో సినిమాని ప్రచారం చేశారు.

# యశ్ టాక్సిక్ విడుదల మరోమారు వాయిదా




కన్నడ రాకింగ్ స్టార్ యష్ హీరోగా, మోస్ట్ టాలెంటెడ్ డైరెక్టర్ గీతూ మోహన్‌దాస్ తెరకెక్కిస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ చిత్రం టాక్సిక్ మరోసారి వాయిదా పడింది. విడుదల తేదీపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. మొదట ఈ చిత్రాన్ని మార్చి 19న విడుదల చేయాలని ప్లాన్ చేసిన మేకర్స్, తర్వాత జూన్ 4కి వాయిదా వేశారు. అయితే ఇప్పుడు ఆ తేదీకి కూడా సినిమా విడుదల కావడం లేదని యష్ స్వయంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన భావోద్వేగపూరితమైన ప్రకటన విడుదల చేశారు. సినిమా కాన్ ఈవెంట్‌లో 'టాక్సిక్'కు వచ్చిన అంతర్జాతీయ స్పందనతో తమ బాధ్యత మరింత పెరిగిందని యష్ తెలిపారు. భారతీయ సినిమాను గ్లోబల్ స్థాయిలో నిలబెట్టేలా ఈ చిత్రాన్ని విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. షూటింగ్ పూర్తయినప్పటికీ, ప్రస్తుతం గ్లోబల్ డిస్ట్రిబ్యూషన్, అంతర్జాతీయ భాగస్వామ్యాలపై పని జరుగుతోందని వెల్లడించారు. అందుకే త్వరలో కొత్త విడుదల తేదీని ప్రకటిస్తామని తెలిపారు. ఇక ఈ వాయిదా వెనుక మరికొన్ని కారణాలు కూడా ఉన్నట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. దాదాపు రూ.700 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి ఓటీటీ హక్కులపై చర్చలు కొనసాగుతున్నాయి. ఒక ప్రముఖ సంస్థ రూ.110 కోట్లు ఆఫర్ చేయగా, నిర్మాతలు మాత్రం కనీసం రూ.250 కోట్లు ఆశిస్తున్నట్లు సమాచారం.





# బన్సాలీ సినిమాలో రామ్‌చరణ్ బదులు..ధనుష్


ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ తన సినిమాల ద్వారా విజువల్ గ్రాండియర్‌కు కొత్త అర్థం తీసుకొచ్చిన వ్యక్తిగా పేరు పొందారు. ఆయన తెరకెక్కించే ప్రతి చిత్రం విజువల్ వండర్‌గా నిలుస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఈ నేపథ్యంలో భన్సాలీ ప్రొడక్షన్స్ నుంచి రాబోతున్న మరో భారీ ప్రాజెక్ట్ ఇప్పుడు సినీ పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారింది. భారీ బ్జడెట్‌తో రూపొందనున్న ఈ మైథోలాజికల్ జంగిల్ డ్రామాను పి.ఎస్. మిత్రన్ దర్శకత్వం వహించనున్నారు. ఈ సినిమాతో మిత్రన్ హిందీ చిత్రసీమలోకి అడుగుపెడుతున్నారు. అడవి నేపథ్యంలో సాగే పౌరాణిక గాథను అత్యాధునిక సాంకేతికతతో, భన్సాలీ స్టైల్ గ్రాండియర్‌తో తెరకెక్కించేందుకు చిత్ర బృందం సిద్ధమవుతోంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ కోసం మొదట మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పేరును పరిశీలించినట్లు సమాచారం. ఈ పాత్రకు ఆయన సరిపోతారని భావించినప్పటికీ, పలు కారణాల వల్ల ఆ ప్రాజెక్ట్ ఆయన చేతిలోకి రాలేదని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ అవకాశం కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్‌ని వరించిందనే వార్తలు వినిపిస్తున్నాయి.

# బుర్ర తక్కువై.. హనుమాన్ వదులుకున్నా

నటి ఫరియా అబ్దుల్లా వ్యాఖ్యలు బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని అందుకున్న హనుమాన్ సినిమా చిన్న సినిమాగా మొదలై ప్రపంచవ్యాప్తంగా భారీ వసూళ్లు సాధించి కొత్త రికార్డులు సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రంతో నటీనటులందరికీ మంచి గుర్తింపు లభించింది. అయితే ఈ బ్లాక్‌బస్టర్ అవకాశాన్ని తానే మిస్ చేసుకున్నానని నటి ఫరియా అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.తాజాగా తన కొత్త సినిమా గాయపడ్డ సింహం మే 1 విడుదలవుతున్న సందర్భంగా ప్రమోషన్స్‌లో పాల్గొన్న ఫరియా, తన కెరీర్‌కు సంబంధించిన ఆసక్తికర విషయాలను పంచుకుంది. 'జాతిరత్నాలు' తర్వాత ఇండస్ట్రీలోకి వచ్చిన సమయంలో కథల ఎంపికపై సరైన అవగాహన లేకపోవడం వల్ల 'హనుమాన్' వంటి మంచి ప్రాజెక్ట్‌ను కోల్పోయానని ఆమె తెలిపింది. ఆ సమయంలో స్క్రిప్ట్‌లను ఎలా అంచనా వేయాలో తెలియదు. మంచి కథను గుర్తించడంలో తప్పు చేశాను. నిజం చెప్పాలంటే అప్పుడు ఆలోచించకుండా 'నో' చెప్పాను. ఇప్పుడు సినిమా రిజల్ట్ చూసాక చాలా బాధగా ఉంది అంటూ ఫరియా తన మనసులోని మాటను బయటపెట్టింది. దర్శకుడు ప్రశాంత్ వర్మ, హీరో తేజ సజ్జాలను ఎక్కడ కలిసినా ఈ విషయాన్ని గుర్తుచేసుకుంటానని కూడా తెలిపింది. ఆ సమయంలో నిజంగా నాకు బ్రెయిన్ లేదు. బుద్ధిలేక నో చెప్పాను.. నిజానికి నాకు కథను ఎలా జడ్జ్ చేయాలో తెలియదు. ఎంచుకునే విషయంలో జాగ్రత్తగా ఆచితూచి అడుగులు వేస్తానని తెలిపింది.



# నెట్‌ఫ్లిక్స్‌కు ఫిక్సయిన డెకాయిట్




టాలీవుడ్ యువ కథానాయకుడు అడివి శేష్, అందాల నటి మృణాల్ ఠాకూర్ కలిసి నటించిన యాక్షన్ ప్రేమకథ డెకాయిట్ ఇప్పుడు డిజిటల్ వేదికపైకి రానుంది. థియేటర్లలో విడుదలైనప్పటి నుంచి ఈ చిత్రం మంచి వసూళ్లతో బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్లింది. విడుదలై మూడు వారాలు దాటినా కూడా వారాంతాల్లో గట్టి కలెక్షన్స్ రావడం ఈ చిత్రం ఎంత పెద్ద విజయం సాధిస్తుందనేది తెలియజేస్తుంది. ఈ విజయానికి ప్రధాన కారణం హీరో అడివి శేష్ సహజ నటన, మృణాల్ ఠాకూర్ అభినయం. సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో అందించిన నేపథ్య సంగీతం సినిమా భావోద్వేగాలను మరింత ఎలివేట్ చేసింది. కథలో యాక్షన్, ఎమోషన్, ప్రేమ వంటి అంశాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.. ఇప్పుడు ఇదే చిత్రం ఓటీటీలో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ప్రముఖ డిజిటల్ వేదిక నెట్‌ఫ్లిక్స్ ఈ చిత్ర స్ట్రీమింగ్ హక్కులను భారీ మొత్తానికి సొంతం చేసుకున్నట్లు సమాచారం. తాజా అప్‌డేట్స్ ప్రకారం, మే 8 నుంచి దేశవ్యాప్తంగా పలు భాషల్లో ఈ చిత్రం స్ట్రీమింగ్ కానుంది.